# శ్రీ వారి బంగారు మేడ



శ్రీమతి. పి. పద్మావతి శర్మ ఎం.ఎ., తెలుగు
తెలుగు పండిట్.

# శ్రీ వారి బంగారు మేడ

**( తిరుమల విశేషాల సుమ మాల )**

**రచన : పి. పద్మావతి శర్మ , ఎం.ఎ., తెలుగు పండిట్**

ప్రచురణ= శ్రీలలిత కళా స్రవంతి
# 103, కృష్ణసాయి టవర్స్,
శిఖామణి సెంటర్, మొగల్రాజపురం,
విజయవాడ-10
ఫోన్ 9291468295, 8125670364

# రచయిత్రి మాట

మనమందరం తిరుమల తిరుపతికి ఎన్నిసార్లు వెళ్ళి వచ్చినప్పటికి దైవ దర్శనానికే ప్రాధాన్యత ఇస్తాము కానీ తిరుమల పరిసరాలు, ఆలయంలోని విశేషాలను అంతగా పట్టించుకోము. కారణం సమయం అనుకూలించక పోవటం ఆలయంలోని విశేషాలను తెలుసుకొనేందుకు మనకు చెప్పే వారు లేకపోవటం. హడావుడిగా ఆలయ ప్రవేశం చేసి తొందర తొందరగా శ్రీవారి దర్శనం చేసుకొని వచ్చే మనకు ఆలయ విశేషాలు తెలిస్తే బాగుంటుంది. అందుకే ఆలయ విశేషాలతో తిరుమల పరిసర విశేషాలతో మీ ముందుకు ఈ పుస్తకాన్ని తేవాలనిపించింది. ఈ పుస్తకమును క్షుణ్ణంగా చదివి తిరుమల పరిసరాలను ఆలయమును దర్శించుకుంటే మీకు ఎన్నో విషయాలు అవగతమవుతాయి. ఆ ఉద్దేశ్యంతోనే మీకు ఈ చిన్ని పుస్తకమును అందిస్తున్నాము. ఈ ప్రయత్నాన్ని సఫలీకృతం చేయవలసిందిగా మనవి చేస్తున్నాను. ఇక ముందు కూడా ఇంకా కొన్ని ఆలయ విశేషాలు, పరిసరాలను మీకు పరిచయం చేయాలని ఆశిస్తూ. . .

**పి. పద్మావతి శర్మ.**
ఎం.ఎ.,టి.పి.

# శ్రీనివాసుని
# నిత్య ఆభరణాలు



## శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆనంద నిలయ ప్రయాణం చదవండి. . . వినండి. . .

# శ్రీ వారి బంగారు మేడ

## ( తిరుమల విశేషాల సుమ మాల)

మనం ఏదైనా ప్రాంతము నుండి తిరుపతికి రైలు ద్వారా కాని, బస్సు ద్వారా కాని లేక మన సొంత వాహనము ద్వారా కాని చేరతాం. రైలు, బస్సు ప్రయాణికులు దేవస్థానం వారి బస్సులలో, లేక ప్రైవేటు జీపులలో సొంత వాహనం వారు వారి వాహనంలో తిరుమల ప్రయాణం మొదలుపెడదాం. తిరుపతి వీధులను దాటుతూ అలిపిరి చేరుతాం. అదే తిరుమల కొండ మొదటి మజిలి శ్రీనివాసుని తలుచుకుంటూ

**గోవిందా - గోవిందా**

ఘాట్ రోడ్‌లో వెళ్ళే వాహనాలలో జాగ్రత్తగా కూర్చుని స్వామి వారిని తలుచుకుంటూ గోవింద నామాలు స్మరిస్తూ, తిరుమల కొండల అందాలను ఆస్వాదిస్తూ ప్రయాణిస్తూ ఉంటే " అదిగో అల్లదిగో శ్రీ హరివాసము పదివేల శేషుల పడగల మయము" వచ్చేశాం. తిరుమల కొండలపైకి శ్రీ వెంకటాచల పాదసన్నిధికి మనం ముందే బుక్ చేసుకున్న కాటేజిలు, లేకపోతే అప్పడు లైన్‌లో ఉండి తీసుకున్న కాటేజీల్లోకి చేరతాం. అమ్మయ్య కాటేజికి వచ్చాం. మనకు ఈరోజో రేపో దర్శనం . ఇంకేం దగ్గరగా ఉన్న పవిత్ర యాత్రా స్థలాలు చూద్దాం రండి. అవిగోనండి శ్రీవారి నామాలు శంఖ చక్రాలు. అనంతాళ్వారి చెరువు. రామానుజుల వారి పూల తోట, శిలా తోరణం, శ్రీవారి ఉద్యానవనం. స్వామి పుష్కరిణి, ఆకాశగంగ, పాపవినాశనం, వైకుంఠ తీర్థం, తుంబూరు తీర్థం, ఆస్థాన మండపం, శ్రీ వెంకటేశ్వరా ధ్యాన జ్ఞాన మందిరం ( ఎస్.వి. మ్యూజియం) అన్నీ చూసి వచ్చేసరికి అలసటతో పాటు ఆనందం మన వెంట వస్తుంది. ఇక కళ్యాణ కట్ట తలనీలాలు సమర్పించే స్థలం. మన అహంకారాలను తలనీలాలుగా మార్చి ఆ భగవంతునికి అర్పించే స్థలం. కానియ్యండి. అయిందా! వెంటనే పుష్కరిణిలో స్నానం.

**స్వామి పుష్కరిణీ స్నానం సద్గురో: పాదసేవనమ్,**
**ఏకాదసీవ్రతం చాపి త్రయ మత్యంత దుర్లభమ్.**
**దుర్లభం మానుషం జన్మ దుర్లభం తత్ర జీవనమ్,**
**స్వామి పుష్కరిణీ స్నానం తత్ర మత్యంత దుర్లభమ్.**

శ్రీ స్వామి వారి పుష్కరిణి సద్గురు పాదసేవనం, ఏకాదశా వ్రతం అత్యంత దుర్లభములు అని ప్రతీతి.

## శ్రీ వారి బంగారు మేడ

కలియుగ వైకుంఠమైన తిరుమల పుణ్య క్షేత్రములో నెలకొన్న కోనేరునే శ్రీ స్వామి పుష్కరిణీ అంటారు. శ్రీ మహావిష్ణువు ఆజ్ఞ మేర వైకుంఠం నుండి ఈ పుష్కరిణీని తెచ్చి గరుడాళ్వారు ఈ క్షేత్రంలో స్థాపించారని పురాణాలు చెబుతున్నాయి. స్వామి పుష్కరిణీ సర్వతీర్థాలకు నిలయం. సర్వ పాపహరణం. స్థాన మాత్రం చేత ఇహపరాలను రెండింటిని ప్రసాదిస్తుంది. ఇటువంటి పరమపావనమైన ఈ పుష్కరిణీలో ధనుర్మాసంలో వైకుంఠ ఏకాదశి మరునాడు వైకుంఠ ద్వాదశి రోజు ఉదయమే సమస్త తీర్థాలని ఆవహిస్తాయి. అందుకే ఆ రోజు స్వామి వారి పుష్కరిణీ తీర్థ ముక్కోటి అంటారు. ధనుర్మాసంలో శుక్ల పక్ష ద్వాదశినాడు సూర్యోదయ వేళ ఎవరైనా మనస్ఫ ప్రీతితో స్నానం చేస్తే వారు, వారి గోత్రికులు, దాయాదులు, బంధువులు అన్ని పాపాల నుండి విముక్తులవుతారు. బ్రహ్మోత్సవాల చివరి రోజున రథ సప్తమి రోజున ఈ పుష్కరిణిలో శ్రీ సుధర్శనచక్రత్తళ్వార్‌కు పవిత్ర స్నానం చేయగా అదే సమయంలో భక్తులు కూడా పవిత్ర స్నానం చేస్తారు. ఈ పుష్కరిణీలో ప్రతి సంవత్సరం ఫాల్గుణ మాసం ఏకాదశి నుంచి పౌర్ణమి వరకు ఐదు రోజుల పాటు తెప్పోత్సవాలు జరుగుతాయి. మొదటి రోజు సీతా రామ లక్ష్మణులు, రెండవ రోజు రుక్మిణీ, శ్రీకృష్ణులు, 3,4,5 రోజులు శ్రీ దేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామికి తెప్పోత్సవాలు జరుగుతాయి. ఆ తెప్పోత్సవాలని చూచి తరించవలసిందే

**శాస్త్రాణాం పరమో వేద: దేవానాం పరమో హరి:**
**తీర్ధానాం పరమం తీర్ధం, స్వామి పుష్కరిణి నృప !**

ఆ పుష్కరిణిలో స్నానం చేసి మన పాపాలను పోగొట్టుకుని స్వామిని తలుస్తు

**ఏడు కొండలు వాడా గోవిందా! గోవిందా!**

శుభ్రమైన వస్త్రములు ధరించి పవిత్రమైన మనస్సుతో ముందుగా శ్రీవారికి ఆలయానికి ఉత్తరము వైపు పుష్కరిణికి వాయువ్య దిశలో ఉన్న వరాహాస్వామి వారిని దర్శిద్దాం.

ప్రధమ దర్శనం ప్రధమ నైవేద్యం, ప్రధమ పూజ , ఇచ్చి శ్రీ శ్రీనివాసుడు తిరుమల కొండపై నివాసం ఉండటానికి వరాహస్వామి నుండి 100 అడుగుల స్థలం తీసుకున్నాడట. అందుకే మనం మొదట వరాహస్వామిని దర్శిద్దాం రండి. స్మరిద్దాం.

ఈ ఆలయం ముఖ మండపం, అర్ధమండపం, అంతరాళం గర్భాలయం అనే నాలుగు భాగాలుగా నిర్మింపబడి మండప స్థంభాలపై మనోహరమైన శిల్ప సౌందర్యం కానవస్తుంది.

శ్రీ వారి బంగారు మేడ

బ్రహ్మోత్సవాల చివరిరోజు శ్రీదేవి, భూదేవి సమేతంగా స్వామి చక్రత్తాళ్వారుతో కల్సి వరాహ స్వామి ఆలయానికి వచ్చి పంచామృత స్నపన తిరుమంజనం జరిపించుకొని వరాహ పుష్కరిణిలో చక్ర స్నానం జరిపించు కొంటాడు. ముఖమండపం నుండి లోనికి ప్రవేశింపగానే వచ్చేదే అర్ధ మండపం ఇదే వారాహస్వామి గర్భగుడి ప్రదక్షిణ మార్గం. దానిని దాటి అంతరాళం అక్కడి నుండే గర్భ గుడి రెండు చేతులలో శంఖు చక్రాలు ధరించి ఎడమ తొడపై భూదేవిని కూర్చోబెట్టుకొని ఊర్ధ్వ పుండ్రాలు ధరించిన వరాహమూర్తిని దర్శించండి. శ్రీ వేంకటేశ్వర పంచ లోహ మూర్తిని కూడా దర్శించండి. ఆ వరాహ స్వామి దగ్గరే అడుగు చతురాస్త్రాకార రాగి యంత్రాన్ని దర్శించండి. అదే శ్రీ వేంకటేశ్వరుడు వరాహ స్వామికి వ్రాసి ఇచ్చిన దాన పత్రం. శ్రీ వేంకటేశ్వర స్వామి కన్నా ముందు నుంచే ఉంటున్న వాడు వరాహస్వామి కనుక తిరుమల క్షేత్రాన్ని ఆదివారాహ క్షేత్రమని కూడా అంటారు దర్శిద్దాం, స్మరిద్దాం, తరిద్దాం.

**వరాహ దర్శనాత్పూర్వం శ్రీనివాసం నమోన్నచ**
**దర్శనా త్పాగ్వరాహస్వ శ్రీనివాసోన తృపస్యతి.**

**" వరంశ్వేతా వరాహాఖ్యం సంహారం ధరని ధరమే "**
**స్వదంష్ట్రా భ్యాం ధరోద్ధారం శ్రీనివాసం భజే నిశమ్ "**

## వెంకట రమణ గోవిందా గోవిందా

వరాహస్వామికి ఎదురుగా కోనేటి గట్టు ఆంజనేయస్వామిని దర్శిద్దాం. ఈ ఆంజనేయ స్వామి నమస్కార భంగిమలో వరాహాస్వామి వైపు ముఖం ఉంచి ఉం టారు. ఇక్కడ ప్రతి ఆదివారం పంచామృత అభిషేకం పూజలు జరుగుతాయి.

అక్కడి నుండి శ్రీవారి బంగారు మేడ, ఆనంద నిలయం చేరడానికి వైకుంఠ క్యూ కాంప్లెక్స్‌కు వెళ్ళాలి. అక్కడ మన సమయం వచ్చే వరకు వేచి చూద్దాం.

శ్రీవారిని తలుస్తూ, గోవింద నామస్మరణ చేస్తూ, అదిగో క్యూ కదిలింది రండి రండి మనం కొద్ది దూరం నడవగానే ఒక వంతెన వస్తుంది. వైకుంఠాన్ని శ్రీవారి ఆలయమును కలిపే వంతెన. మీకు తెలుసో, తెలియదో అది జరిగెడు వంతెన. శ్రీవారి ఊరేగింపులో లోనికి జరుగుతుంది.

**End of Preview.**

**Rest of the book can be read @**

**[http://kinige.com/book/Sri+Vari+Bangaru+Meda](http://kinige.com/book/Sri+Vari+Bangaru+Meda)**

* * *